మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

| శనివారం SATURDAY 18.1.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | పంచమి |
| --- | --- | --- | --- |

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 223 ‖ వెల (Price) రూ.6.50

శనివారం, సూర్యోదయం: 6-50, సూర్యాస్తమయం: 6-03. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత ఋతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి పూర్తి. నక్షత్రం: పూర్వఫల్గుణి పగలు 2-52 వరకు. వర్జ్యం: రాత్రి 10-50 నుంచి రాత్రి 12-37 వరకు. రాహుకాలం: ఉదయం 9-38 నుంచి ఉదయం 11-02 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-50 నుంచి ఉదయం 7-35 వరకు. అమృతకాలం: ఉదయం 7-53 నుంచి ఉదయం 9-38 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



ముడా స్కామ్‌లో 300 కోట్ల ఆస్తుల అటాచ్

హెచ్-1బీ నిబంధనల్లో భారీ మార్పులు

ఈపీఎఫ్ ఖాతాను బదిలీ చేసుకోవచ్చు!

కొత్త సిమ్‌కార్డులకు ఆధార్ వెరిఫికేషన్

ఫ్రాడ్ కాల్స్‌పై ఫిర్యాదులకు మొబైల్ యాప్

- లోపలిపేజీల్లో




## దీప్తికి అర్జున

రాష్ట్రపతి చేతులమీదుగా పురస్కారం అందుకున్న తెలంగాణ అథ్లెట్ › 11



రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన రైతుధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో తనకు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్న మహిళా రైతు సునుగంటి చెన్నమ్మ

# గ్యారెంటీలపై గల్లా పడదాం

## 54 వేల లోన్ మాఫీ కాలేదు!

**గ్యాస్ సబ్సిడీ ఇయ్యకపాయె.. రైతుబంధు రాకపాయె**

**మోసపోయినం.. మళ్లీ కేసీఆర్ వస్తేనే పేదలకు మేలు**

**షాబాద్ రైతుధర్నాలో కేటీఆర్‌తో చెన్నమ్మ ఆవేదన**

'మాది రంగారెడ్డి జిల్లా కుమ్మరిగూడ. నాలుగెకరాల పొల మున్నది. బ్యాంకులో రూ.54వేలు లోన్ తీసుకున్న. నాకు మాఫీ రాలేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని చెప్పి చెయ్యలేదు. అటు రుణమాఫీ కాకపాయె. ఇటు రైతు బంధు రాకపాయె. ఎట్ల జెయ్యాలె! 500కు గ్యాస్ ఇస్తమని చెప్పి, 900 తీసుకుంటుండ్రు. 4వేలు ఫించన్ ఇస్తామని ఇప్ప టికి కేసీఆర్ ఇచ్చిన పింఛనే ఇస్తుండ్రు. రేవంత్‌రెడ్డి వచ్చినంక ఏం మంచిగ జేసిండు? ఆయనను ఏడనన్న దొరకపట్టుకుని మాలాంటోళ్లు ఎంత ఇబ్బంది పడ్తున్నరో చెప్పండ్రి. కేసీఆర్ సార్ వస్తేనే మాలాంటి పేదలకు మంచిజరుగుతది.

- సునుగంటి చెన్నమ్మ

## కాంగ్రెసోళ్లను నిలదీద్దాం.. ప్రజలకు కేటీఆర్ పిలుపు

- నాడు నాట్లప్పుడు, నేడు ఓట్లప్పుడు రైతుబంధు
- తెలంగాణలో గ్యారెంటీలన్నీ అమలు చేస్తున్నమని ఢిల్లీకి పోయి రేవంత్‌రెడ్డి చెప్పడం పెద్ద జోక్
- తెలంగాణను ఉద్ధరించలేనోడు ఢిల్లీని ఉద్ధరిస్తడా?
- సీఎం అబద్ధాలపై ఆడబిడ్డలు భగ్గుమంటున్నరు
- రైతుభరోసా 15 వేలు ఇచ్చేదాకా వదిలిపెట్టం
- ఆ నియోజకవర్గాల్లో త్వరలోనే ఉపఎన్నికలు
- రైతుధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### అరడజన్ దొంగల్లా రేవంత్ ముఠా

**భూదందాలు చేస్తూ కోట్లు కొల్లగొడుతున్నరు** › 5

**హెగ్డేవార్‌ను నోరారా పొగిడిన రేవంతే సిసలైన ఆరెస్సెస్‌వాది**

**బ్లాక్‌మెయిల్‌కు ముఖ్యమంత్రే బ్రాండ్ అంబాసిడర్: కేటీఆర్**

హైదరాబాద్, జనవరి 17 (నమస్తేతెలంగాణ): రైతులకు రుణమాఫీ చేయకుండా, రైతు భరోసా ఇవ్వకుండా, ఆడబిడ్డలకు నెలకు రూ.2500 చొప్పున ఖాతాల్లో వేయకుండా, 4 వేలకు పింఛన్ పెంచకుండా స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను గల్లా పట్టు కొని అడగాలని, ఆరు గ్యారెంటీలు ఏడికిపోయిన వని నిలదీయాలని రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీని కూడా అమలు చేయని సీఎం రేవంత్‌రెడ్డి, ఢిల్లీకి వెళ్లి అక్కడ గ్యారెంటీలు అమలు చేసే బాధ్యత తనదని చెప్పడం ఈ ఏడాది పెద్దజోక్ అని ఎద్దే వాచేశారు. 'తల్లికి అన్నం పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తానని చెప్పిన చందంగా రేవంత్ వైఖరి ఉన్నది.. › 5వ పేజీలో

## మరో రైతు బలవన్మరణం



దిగుబడులు రాక.. అప్పులు తీరక › 3

ఖమ్మం జిల్లాలో అన్నదాత ఆత్మహత్య


## కాళేశ్వరాన్ని కాటగలిపి!

**నీటి కుట్రలు.. మళ్లీ మొదలు**

### ప్రాణహిత నీళ్లను ఎత్తుకుపోయే ఎత్తుగడ!

ఏపీ ప్రభుత్వం భారీ వ్యయంతో చేపట్టిన జీబీ (గోదావరి-బనకచర్ల) లింక్ వెనక భారీ కుట్ర దాగి ఉన్నదా? తెలంగాణకు ప్రాణాధారమైన ప్రాణహిత జలా లను కొల్లగొట్టేందుకే ఆ ప్రాజెక్టా? సంవత్సరంలో 300 రోజులపాటు సజీవంగా ఉండే ప్రాణహిత నీళ్లను ఎలాంటి అడ్డంకులు లేకుండా తరలిం చుకుపోవడానికి ఏపీ ప్రయత్నిస్తున్నదా? తెలంగాణకు సంబంధించిన కొందరు దాని ప్రయత్నాలకు సహకారం అందిస్తున్నారా? తనవంతుగా కేంద్రం కూడా వత్తాసు పలుకుతున్నదా?

సాగునీటి రంగ నిపుణులు ప్రస్తుతం ఈ అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఏపీ ప్రతిపాదనలపై కేంద్రం వేగంగా చర్యలు చేపట్టడం, మరోవైపు కాళేశ్వరం రిపో ర్టులో, ఇతర ప్రాజెక్టులకు అనుమ తుల మంజూరులో తాత్సారం చేయడమూ అందుకు బలాన్ని చేకూర్చుతున్నది. గోదావరి ప్రాజెక్టులపై ఉమ్మడి రాష్ట్రంలో నాటి పాలకులు చేసిన కుట్ర లనే నేడు మరోసారి అమలుకు పూనుకున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



- **80 వేల కోట్ల జీబీ లింక్ మర్మమిదేనా?**
- ఏడాదిలో 300 రోజులు ప్రాణహిత నీటి ప్రవాహం
- ఇంద్రావతిలోనూ ఇంచుమించు అదేస్థాయిలో నీళ్లు
- గోదావరి జలాల్లో సింహభాగం ఈ రెండు నదులదే
- ఆ జలాలను చెరబట్టడమే లక్ష్యంగా ఏపీ అడుగులు!
- జీబీ లింక్‌కు అత్యధిక రోజులు నీళ్లందేలా పథకరచన
- ఉమ్మడి రాష్ట్రంలోనూ గోదావరి జలాలపై ఇవే కుట్రలు
- దిగువకు నీళ్లు ఆగకుండా ప్రాజెక్టులు కట్టిన నాటి పాలకులు
- కుట్రలను ఛేదించిన కేసీఆర్ విజన్.. ప్రాజెక్టుల రీడిజైన్
- నీళ్లున్నచోటే కాళేశ్వరం, సమ్మక్కసాగర్, సీతమ్మసాగర్
- జీబీ లింక్ నేపథ్యంలో కాళేశ్వరాన్ని బలిపెట్టే కుయుక్తులు
- ఒక్క పిల్లర్ కుంగితే ప్రాజెక్టుపైనే కత్తిగట్టడం అందుకేనా?
- కేంద్రం వత్తాసుపైనా నిపుణుల అనుమానాలు

హైదరాబాద్, జనవరి17 (నమస్తే తెలంగాణ): ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.80 వేల కోట్ల భారీ అంచనా వ్యయంతో జీబీ లింక్ (గోదావరి-బనకచర్ల) ప్రాజెక్టును చేపట్టింది. కేవలం ఈ లింక్ ద్వారానే రోజుకు 2 టీఎంసీలను ప్రకాశం బరాజ్, బొల్లపల్లి రిజర్వాయర్ మీదుగా బనకచర్లలో వేసి పెన్నా బేసిన్‌కు మొత్తంగా 200 టీఎంసీలను తరలించాలనేది దాని లక్ష్యం. ఇంతభారీ ప్రాజెక్టు సక్సెస్ కావాలంటే ఏడాదిలో అత్యధిక రోజులు జలాలు అందుబాటులో ఉండాలి. మరోవైపు ప్రధాన గోదావరిలో వరద ప్రవాహ రోజులు ఏడాది మొత్తంలో 70 రోజులకు మించి లేవు. మరీ ఈ జీబీ లింక్ ఏ విధంగా విజయవంతమవుతుంది? ఎందుకు చేపడుతున్నారు? ఏ భరోసాతో అంతమొత్తం వెచ్చించేందుకు › 2వ పేజీలో

## కృష్ణా ట్రిబ్యునల్ ఆదేశాలు

# కేసీఆర్ పోరాట ఫలితమే

- సెక్షన్-3 ప్రకారం రాష్ట్రాలకు నీటి కేటాయింపులు ఉండాలని బ్రిజేశ్ ట్రిబ్యునల్‌తో పట్టుబట్టిందే కేసీఆర్
- ట్రిబ్యునల్ మధ్యంతర ఉత్తర్వుల్ని స్వాగతిస్తున్నం
- ఇది ముమ్మాటికీ బీఆర్ఎస్ ప్రభుత్వ విజయమే
- కాంగ్రెస్ ఘనతగా కొందరు చెప్పుకోవడం సిగ్గుచేటు
- ఏపీ పునర్విభజనచట్టం, సెక్షన్ 89 తెచ్చిందే కాంగ్రెస్
- కృష్ణా జలాల కేటాయింపుల విషయంలో దశాబ్దాలుగా తెలంగాణకు తీరని అన్యాయం చేసిందే కాంగ్రెస్
- వారి తప్పుల్ని సరిదిద్దేందుకు పదేండ్లు పట్టింది..
- కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా దక్కేవరకూ పోరాటం చేస్తాం.. మాజీ మంత్రి హరీశ్ స్పష్టీకరణ



కృష్ణా జలాల కేటాయింపులు రాష్ట్రాల వారీగా ఉండాలి తప్ప ప్రాజెక్టుల వారీగా ఉండకూడదని మొదటి నుంచీ కేసీఆర్ చేసిన వాదనతో ఎట్టకే లకు బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఏకీభ వించింది. నదీజలాల కేటాయింపుల్లో తెలంగాణకు ఇకనైనా న్యాయం జరు గుతుందని ఆశిస్తున్నం. కేసీఆర్ కొట్లాడి సాధించిన విజయాన్నీ తమ ఘనతగా చెప్పుకోవడం కాంగ్రెస్ భావదారిద్ర్యానికి నిదర్శనం.

-హరీశ్‌రావు

› 2

## క్యాలెండర్ ఏది? జాబులేవి?

- **రెండు లక్షల ఉద్యోగాలు బుట్టదాఖలు**
- **రాష్ట్ర సర్కారుపై నిరుద్యోగుల మండిపాటు**
- **మేలో నోటిఫికేషన్లు అంటూ కొత్త లీకులు**
- **ఆ ఆరు నెలలంతా ఎన్నికలు, కోడ్ తప్పదు**
- **ఉద్యమానికి సై అంటున్న ఉద్యోగార్థులు**

హైదరాబాద్, జనవరి 17 (నమస్తే తెలంగాణ): ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ.. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు.. ఇవీ అశోక్‌నగర్‌లో నిరుద్యోగులకు కాంగ్రెస్ పెద్దలు ఇచ్చిన ప్రధాన హామీలు. ఏడాది గడిచినా అతీగతీ లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం దగాపై రగిలిపోతున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లు మీ ఖాతాలో వేసుకొని ఎన్నాళ్లు ఏమార్చుతారు? అంటూ మండిపడుతున్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో ఇచ్చిన హామీలు, గ్యారెంటీలను నెరవేర్చాలని, లేదంటే కాంగ్రెస్ మోసాలకు జవాబు › 6వ పేజీలో

## ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్

**ఈ నెల 31 నుంచి పార్లమెంటు సమావేశాలు** › 7






## ప్రజాభవన్‌కు వస్తేనే ఇల్లు ఇస్తరా?

- **వారంలోనే 5,500 మందికిపైగా రాక**
- **దరఖాస్తుల్లో 87 శాతం ఇండ్ల కోసమే**
- **స్పష్టత ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం**

హైదరాబాద్, జనవరి 17 (నమస్తే తెలంగాణ): ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం వేలాది మంది ప్రజాభవన్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మంగళ, శుక్రవారాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారు. వారం రోజుల్లోనే ఏకంగా 5,562 దరఖాస్తులు వచ్చాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఓవైపు ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా, క్షేత్రస్థాయిలో సర్వే చేసిన తర్వాతే ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రులు చెప్తున్నారు. ప్రజాభవన్‌కు వచ్చిన దరఖాస్తులను సంబంధిత › 6వ పేజీలో



## గ్రామసభల్లో ఇండ్ల అర్హుల జాబితా

- స్థలం ఉన్నవారికి మొదటి విడతలోనే ఇందిరమ్మ ఇండ్లు
- రెండోవిడతలో లేనివారికి స్థలంతోపాటు ఇండ్లూ ఇస్తం
- త్వరలో 'వీఆర్వో' పరీక్షలు › 6
- మంత్రి పొంగులేటి వెల్లడి